# మహాభారతరచనావిధానము.

వేదములోని ఛందోనియమములను లౌకికమునకుఁ దెచ్చినవాఁడు "వాల్మీకి". సంస్కృతవాఙ్మయమున రామాయణమునకుంగల "కవితావైశద్యము" మహాభారతమునకు లేదు. కాళిదాస మహాకవి సర్వవిధముల వాల్మీకిననుసరించియే కవిత్వముఁ జెప్పినటులఁ గవితావిమర్శకులు తెలుపుదురు. రామాయణములోని యుత్తరకాండ బాలకాండలు తక్కిన కాండల నొక్కఁడే రచియించియుండఁడని కవితాపద్ధతి వెల్లడిచేయుచున్నది. భారతమట్టులు లేదు. కర్ణపర్వములోని కర్ణవధఘట్టము కాక, మిగిలినమహాభారతమంతయుఁ గవిత్వవిశేషములను స్ఫురింపఁజేయదు. లక్షశ్లోకపరిమితిగల మహాభారతమంతయు "శతసాహస్ర్యం వైయాసికాఖ్యం" అనుటచే దానికి వ్యాసుఁడే కర్తయని స్థూలదృష్టిని గాన్పించునుగాని సూక్ష్మదృష్టితో నాలోచించినచో వ్యాస, వైశంపాయన, సౌతి, యనువారలు జయ, భారత, మహాభారతములను గ్రంథములఁ జేసిరనియు వ్యాసుని "జయ"మును వైశంపాయనుఁడు, వ్యాసవైశంపాయనుల గ్రంథములను సౌతియు, దమ గ్రంథములలోఁ గలిపివేసి యేదివ్యాసకృతమో యేదివైశంపాయనకృతమో యేదిసౌతికృతమో తెలియకుండఁ జేసిరనియు, విశదము కాఁగలదు. ఇందులకు మహాభారతమునందే నిదర్శనములుగలవు. మనకిఁగాన్పించు మహాభారతముగాక వ్యాసునిశిష్యులగు "సుమంతుఁడు, జైమిని, పైలుఁడు, శుకుఁడు, వైశంపాయనుఁడు" కూడ మహాభారతసంహితలఁ జేసిరని యాక్రిందిశ్లోకార్థములు చెప్పుచున్నవి.

(౧) వ్యాసుఁడు వేదములను, భారతమును "సుమంతుఁడు, జైమిని, పైలుఁడు, శుకుఁడు, వైశంపాయనుఁడు" అను నైదుగురుశిష్యులచేఁ జదివించెను. వారైదుగురు నైదుభారతసంహితలఁ బ్రకాశింపఁ జేసిరి.

మఱియు క్రీ॥ పూ॥ నాలవశతాబ్దప్రాంతమున నుండెనని తలఁపఁబడు "ఆశ్వలాయనుఁడు" తనగృహ్యసూత్రములలో భారత మహాభారతగ్రంథములు

---

(౧) వేదానధ్యాపయామాస మహాభారతపంచమాన్। సుమంతుం జైమినిం పైలం శుకం చైవ స్వమాత్మజం। ప్రభుర్వరిష్ఠో వరదో వైశంపాయనమేవ చ। సంహితాస్తైః పృథక్త్వేన భారతస్య ప్రకాశితాః॥ ఆదిపర్వము. ౬౩–౯౦.

వేఱుగానుండెననియు "సుమంతా"దివ్యాసశిష్యులు భారతగ్రంథకర్తలనియుఁ జెప్పుచున్నాఁడు. చూడుఁడు.

౨. సుమంతుఁడు జైమిని వైశంపాయనుఁడు పైలుఁడు సూత్రభాష్య భారత మహాభారత ధర్మాచార్యులు.

"జయ" మనునది వ్యాసకృతమనుట కాధారశ్లోకము. (౧) సాక్ష్యము. ఈ జయశబ్ద మచటనచట సూచించియున్నాఁడు. (౨) సుమంతుపైలాదుల భారతములిప్పు డంతరించినవి. జైమినిభారతములోని యశ్వమేధపర్వమే నిలిచియున్నది. "వైశంపాయనకృత" మను భారతమే నేఁడు మనచేఁ బఠింపఁబడుచున్నదట. నేఁడు కాన్పించు మహాభారతములోనే "వ్యాసవైశంపాయన సౌతి" కృత భాగములున్నవని వ్రాసియుంటిని. కవిత్రయకృత సంస్కృతమహాభారతము నాంధ్రీకరించుటలోఁ గూడ కవిత్రయసంబంధము గలుగుట యాశ్చర్యకరము. ఆంధ్రీకృత మహాభారతములోని కవిత్రయభాగముల విభజించునటుల సంస్కృతమహాభారతములోని వ్యాస వైశంపాయనాదుల భాగములను విభజింపలేము. కారణమేమనఁగా వ్యాసునిజయమును వైశంపాయనుఁడు తానురచించుభారతమున కనువగునటుల మధ్యమధ్యను జేర్చుకొనినాఁడు. అటులనే సౌతి వ్యాసునిజయముతో మిశ్రమైన వైశంపాయన భారతమును తనమహాభారతములో జేర్చుకొనినాఁడు. అందువలన వ్యాస వైశంపాయనుల "జయ భారతముల"ను విభజింప శక్యముకాకున్నది. కాని సౌతి శౌనకాదులకును వైశంపాయన జనమేజయులకును జరిగిన ప్రశ్నోత్తరములు మాత్రము వ్యాసుని జయములోనివి కావని స్పష్టముగాఁ జెప్పవచ్చును. ఆశ్వలాయనుని కాలమునకు (క్రీ. పూ. 4–వ శతాబ్దప్రాంతము) వ్యాసునిజయము కాకుండినను భారత మహాభారతములు మాత్రము ప్రత్యేకముగ నుండినటుల నాతనిగృహ్యసూత్రమె సాక్ష్య మిచ్చుచున్నది. క్రీ. శ. నాలవశతాబ్దమునకు జయ భారత మహాభారతము లిప్పటివలెఁ గలిసి యేకరూపముగా లక్షశ్లోకపరిమిత కలవిగా నున్నవని, క్రీ. శ. (౩౫౭) సంవత్సరపు "గుప్త" శాసనముచే నూహింపఁబడుచున్నది. ఆ "శిలాశాసనము" యొక్క సంపూర్ణప్రతిబింబమును భారతపు శాసనశోధకులు ప్రకటించియున్నారు. మఱియు "భాసమహాకవి" నాఁటికి నేఁటిభారతరూప మేర్పడియుండెనని యాతనినాటకములె సాక్ష్య

(౨) సుమంతు జైమిని వైశంపాయన పైల సూత్ర భాష్య భారత మహాభారత ధర్మాచార్యాః.
ఆ. గృ. 3-4-4.

మిచ్చుచున్నవి. ఆ మహాకవి భారతములోని వనపర్వమునుండి శల్యపర్వాంతమువఱకు నుండినగాథ "నాఱు" నాటకములనుగా రచించియున్నాడు (1) మధ్యమవ్యాయోగము. ఇది పాండవు లరణ్యమున నుండఁగ భీమఘటోత్కచులకుఁ జరిగిన గాథ. మఱియు నాదిపర్వములోని ఘటోత్కచజన్మాదికమును సభాపర్వములోని ద్యూతవిజితులగు పాండవులు వనవాసమునకేగుటయును సూచించుచున్నది. (2) పంచరాత్రము. ఇది పాండవు లజ్ఞాతవాసమున నుండునప్పుడైన కీచకవధ, గోగ్రహణము అభిమన్యువివాహాదికము మొదలగువానిని సూచించుచున్నది. (3) దూతవాక్యము. ఇది శ్రీకృష్ణరాయభారముఁ జెప్పుచున్నది. (4) దూతఘటోత్కచము. ఇది భీష్మపర్వాదిగాథను సూచించుచున్నది. (5) కర్ణభారము. ఇది యరణ్యపర్వాంత గాథను కర్ణపర్వగాథతోఁ గలిపి చెప్పుచున్నది. (6) ఊరుభంగము, ఇది శల్యపర్వాంతగాథనుఁ జెప్పుచున్నది. మఱియు "బాలచరితము" అను సంస్కృతనాటకమును భాసమహాకవి రచించియుండెను. ఆనాటక గాథ హరివంశములోని గోపికలకుఁ బాలకృష్ణునకు నైన కథలఁగూడఁ జెప్పుచున్నది గాన హరివంశముకూడ భాసునినాఁటికిఁ గలిగి యున్నదని స్పష్టమగుచున్నది. అయితే భాసుఁ డెప్పటివాఁడు? కాళిదాసుకూడ మాళవికాగ్నిమిత్రమునందు భాసునిఁ దలఁచుటచే నంతకుఁ బూర్వుఁడు. స్వప్నవాసవదత్త నాటక పుఁటీకలో, త. గణపతిశాస్త్రులవారు, భాసుఁడు చాణక్యునికంటెఁగూడ ప్రాచీనుఁడని వ్రాసియున్నారు. కారణమేమనఁగా భాసునినాటకములోని శ్లోకమొకటి "కౌటిల్యుని (చాణక్యుని) యర్థశాస్త్రమున" నుల్లేఖింపఁబడియున్నదఁట. కౌటిల్యుఁ డచట నిది యన్యునిశ్లోకమని సూచించియున్నాఁడఁట. కాన కౌటిల్యుఁడు భాసునినాటకములోని శ్లోకమునే యుదాహరించియుండునని గణపతిశాస్త్రులవారి యభిప్రాయమైయున్నది. మఱియు భాసునిప్రయోగములలోఁ గొన్ని "పాణినీయ" విరుద్ధములుగా నున్నవిగాన, భాసుఁడు పాణినికంటెఁగూడ పూర్వుఁడని కొందఱందురుగాని క్రీ. పూ. 7. శతాబ్దప్రాంతముననుండిన "ఉదయనుని" గాథను భాసుఁడు నాటకముగా రచించియుండుటచేఁ "బాణిని" కంటె భాసుఁడు పూర్వుఁడనుటకు వీలులేదు కాని చాణక్యునికంటెఁ బూర్వుఁడై, క్రీ. పూ. 5 శతాబ్దప్రాంతమున నుండిన నుండవచ్చును. నాఁటికి భారత మహా

(౧) నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమం । దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్.

(౨) "జయోనామేతిహాసోఽయం" - స్వర్గారోహణపర్వము.

భారతగాథలు వెవ్వేఱుగనుండిన నుండవచ్చును. భారతము సౌప్తికపర్వాంతము వఱకేయని మున్నుఁ బ్రాయఁబోవు నాపద్ధతిలోనిగాథనుగూడ నాటకమునుగా రచించియుంటె ననుటకుఁగాను తదంతర్గత మని చెప్పఁబడు హరివంశగాథను "బాలచరితము" నుగా రచించియుండును. లోకమాన్యతిలకు, భాసుఁడు కాళిదాసునికంటెఁ బూర్వుఁడైనవాఁడు క్రీ. శ. 1, 2 శతాబ్దములనాఁటివాఁడై యుగునని తలఁచు చున్నాఁడు. గణపతిశాస్త్రులవారి శ్లోకదృష్టాంతపూర్వకముగు నిదర్శనము లోకమాన్యునితలఁపునకంటెఁ బ్రమాణము. క్రీ. శ. నాలవశతాబ్దములోని గుప్తరాజులనాఁటికి, లక్షశ్లోక పరిమితిగల భారతముండుటయు, ఆశ్వలాయన భాష్యకారులనాఁటికి, భారత మహాభారత గ్రంథములు వేఱుగనుండుటయు నిశ్చయమని నాతలఁపు. వ్యాసాదు లెప్పుడు జయాదులను రచించిరి? వారిగ్రంథముల కాద్యంతము లెచట నిచటనై యుండును? అనుదానిగురించి విమర్శింతము.

వ్యాసుఁడు భారతయుద్ధ మింకను గ్రుననఁగా, ధృతరాష్ట్రునికడ కరుదెంచి మహోత్పాతములనువర్ణించి యుద్ధము ఘోరముగ జరుగఁగలదనియు, అందు కౌరవులు, నశింతురనియు వారికీర్తిని గ్రంథరూపములో లోకమున వ్యాపింపఁ జేతుననియుఁ జెప్పి యుద్ధవృత్తాంతములఁ జెప్పుటకు సంజయుని నియోగించి హిమాలయారణ్యమున కేగెను. అటఁ నచట మూఁడేండ్లు భారతమును రచించెననియు అది (౮౮౦౦) యెనిమిదివేల యెనిమిదివందల శ్లోకము లుండు ననియు ఛేదింప శక్యము కాకుండు ననియు నీక్రిందిశ్లోకార్థములు చెప్పుచున్నవి.

(౧) కృష్ణద్వైపాయనుఁడు మూఁడేండ్లు నిత్యమును లేచి యీమహాభారతమనువద్భుత మగునాఖ్యానమును జేసియున్నాఁడు. (ఇది వైశంపాయన వాక్యము)

(౨) వ్యాసుఁడు నాఁడు గూఢముగు గ్రంథగ్రంథినిఁ గుతూహలముతో జేసిని ప్రతిజ్ఞచేసెనో దానిని జెప్పెద.

---

(౧) త్రిభిర్వర్షైః సదోత్థాయీ కృష్ణద్వైపాయనో మునిః | మహాభారతమాఖ్యానం కృతవానిదముత్తమం - ఆదిపర్వము ౬౨-౫౨.

(౨) గ్రంథగ్రంథిం తదాచక్రే మునిర్గూఢం కుతూహలాత్ | యస్మిన్ ప్రతిజ్ఞయా ప్రాహ మునిర్ద్వైపాయనస్త్విదం | అష్టౌ శ్లోకసహస్రాణి అష్టౌ శ్లోకశతానిచ | అహం వేద్మి శుకో వేత్తి సంజయో వేత్తి వా నవా | తచ్ఛ్లోకకూటమద్యాపి గ్రథితం సుదృఢం మునే | భేత్తుం న శక్యతేర్థస్య గూఢత్వాత్ ప్రశ్రితస్యచ॥ ఆదిపర్వము॥ అనుక్రమణికాధ్యాయము.

(ఆ గ్రంథము) ఎనిమిదివేల యెనిమిదినందల శ్లోకములుకలది. దీనిని నేనెఱుఁగుదును. శుకుఁడెఱుఁగును. సంజయుఁ డెఱుఁగునో యెఱుఁగఁడో. అశ్లోక కూట మిప్పటికిని సుస్థిరముగా గ్రథితమై యున్నది సుమా. శౌనకా! అది గూఢమగుటచేతను ప్రశ్రిత మగుటచేతను అర్థమునకు భేదింపశక్యము కాకున్నది. (ఇది సౌతి శౌనకునితోఁ జెప్పినవాక్యము.) ఎనిమిదివేల యెనిమిది నందల శ్లోకములు వ్యాసకృత మగుట సత్యము. వానిని నేఁటి యాంధ్ర దేశపుఁ బండితులు వ్యాసఘట్టము లనియు గూఢార్థయుక్తము లనియుఁ బలుకుదురు. సౌతికాలమున కవి, వైశంపాయనభారతమునందిమిడి యున్నవి. వాని నాతఁ డెఱుఁగును. శుకుఁ డెఱుఁగునట సంజయుఁ డెఱుఁగునో యెఱుఁగఁడో యని సౌతి చెప్పుచున్నాఁడు. సౌతి యీమహాభారత ముపాఖ్యానములతో లక్షశ్లోక పరిమితి కలదనియు, నుపాఖ్యానములు లేని యిరువదినాలుగువేల శ్లోకపరిమితి కలదానిని (వ్యాసుఁడు) చేసియున్నాఁ డనియు ఉపాఖ్యానరహితమైనది భారత మని యు పిమ్మట నధికమగు నర్ధశతశ్లోకములతోఁ దాఁ జేసినగ్రంథమున కను క్రమణికఁ జేసియున్నాఁ డనియు నీక్రింది శ్లోకతాత్పర్యములచేఁ దెలియ నగును.

(౧) ఈపుణ్యమైన నూఱువేలశ్లోకములు గలభారత ముపాఖ్యానములతోఁ గూడినదని తెలిసికొనవలయును. ఉపాఖ్యానరహితముగ నిరువదినాలుగువేల భారతసంహితనుఁ జేసియుండెను. (వైశంపాయనుఁడు శౌనద్యునకు) అది భారత మని చెప్పఁబడుచున్నది. తరువాతను—వ్యాసుఁ డేఁబదిశ్లోకము లధికముగ సంక్షేపముగ (అనుక్రమణికను) చేసెను.

ఇప్పుడు మనకుఁ గాన్పించు ముద్రితభారతప్రతులు నాకుఁ దెలిసినంతవఱకు నాలుగున్నవి. నేను జూచుచున్నప్రతులలో నె యన్యోన్యవిరుద్ధపాఠము లుండుట యాశ్చర్యకరముగ నున్నది. కొన్నిప్రతులలో గాథలే మాఱియుండుట మఱియు నాశ్చర్యకరముగా నున్నది. ఒకప్రతిలో ద్రౌపదీస్వయంవర మై వివాహమైన పిమ్మటఁ గర్ణాదులు హస్తినాపురమునుండి పాంచాలపురముపైకి (భీష్మాదులకుఁ దెలియకుండఁగ) యుద్ధమునకు రాఁగా భీమార్జునులు విజృంభిం

(౧) ఇదం శతసహస్రం హి శ్లోకానాం పుణ్యకర్మణాం। ఉపాఖ్యానైః సహజ్ఞేయం శ్రావ్యం భారతముత్తమం। చతుర్వింశతిసాహస్రీం చక్రే భారతసంహితాం। ఉపాఖ్యానైర్వినా తావద్భారతం ప్రోచ్యతే బుధైః॥ తతో ఽధ్యర్ధశతం భూయః సంక్షేపం కృతవా నృషిః। అనుక్రమణికాధ్యాయం॥

చుటయు సర్పసేనుఁ గర్ణునికొమారు నొకని సైంధవపుత్త్రు నొక్కనిఁ బంపఁ దక్కిన వారు పరుగిడి హస్తిపురికిఁ జేరుటయు, వర్ణింపఁబడియున్నది. ఇది యాంధ్రీకృత మహాభారతమునఁ గాని తెనుఁగున ముద్రింపఁబడిన సంస్కృతమహాభారతమునఁ గాని కాన్పింపదు. కుంభకోణమునందు, టి. ఆర్. కృష్ణమాచార్యునిచే ముద్రింపఁబడిన సంస్కృతమహాభారతము, ఆదిపర్వము 218 అధ్యాయముఁ జూచిన నీ వింత విశదము కాఁగలదు—

నేఁటి కాలమున జర్మనీ దేశీయులు నానాదేశసంస్కృతభారతప్రతులను శోధించి "ఆదిసభా"పర్వములను నవీనముగ ముద్రించిరఁట. పూనాలోని "రామకృష్ణభాండార్కరు"గారి యాధిపత్యమున, భరతఖండపు నానాభాగకోశములను శోధింపఁబడి "విరాటపర్వము" ముద్రింపఁబడిన దఁట. రవీంద్రనాథ ఠాకూరుగారి "విశ్వభారతి" విశ్వవిద్యాలయమున, నానాదేశకోశములను సేకరించి "డాక్టర్ వింటర్నిట్జు" గారి యాధిపత్యమున మహాభారతము శోధింపఁబడుచున్నది. విజయనగరమున నవీనముగ స్థాపించిన "భారతతీర్థ" పరిషత్తువారును మహాభారతశోధనకుఁ గడంగు సూచనలు కాన్పించుచున్నవి. నేఁడు ముద్రింపఁబడిన మహాభారతప్రతులలో "టి. ఆర్. కృష్ణమాచారిగారి" కుంభకోణపుప్రతియు, కలకత్తాలో ముద్రింపఁబడిన "ప్రతాపచంద్రరాయి" గారి ప్రతియు, ఆంధ్రాక్షరములతో నేఁటికిఁ బదినాలుగేండ్లకుఁబూర్వము "నే. వేంకటసుబ్బశాస్త్రులవారిచే" ముద్రింపఁబడిన ప్రతియుఁ జూడఁగ నొకదానితో నొకటి సమానము గాకున్నవి.

పర్వసంగ్రహాధ్యాయమునం దేపర్వమున నెన్నియధ్యాయము లుండునో చెప్పఁబడియున్నది. అప్రకార మాదిపర్వమునందు రెండువందలయిరువదియే నధ్యాయము లుండవలసియుండఁగా, కుంభకోణపుఁబ్రతిలోని యాదిపర్వము 260 అధ్యాయములును, కలకత్తా ప్రతిలోని యాదిపర్వము 236 అధ్యాయములును, ఆంధ్రాక్షరపుఁబ్రతిలోని యాదిపర్వము 284 అధ్యాయములును, కలిగియుండుట యాశ్చర్యముఁ బుట్టించుచున్నది. నేను జూచిన వ్రాఁతప్రతులాంధ్రాక్షరపుఁ బ్రతులతో సరిపోవుచున్నవి. ఆంధ్రాక్షరముద్రితప్రతియందు నాలాయని సర్పాఖ్యానము రెండధ్యాయములును, సుభద్రాపరిణయగాథ నాలుగధ్యాయములును పర్వాంతమందు, ప్రక్షిప్త మని కూర్పఁబడినవి. నీలకంఠాచార్యు లీయాఱధ్యాయములను "జైమినిభారతము"లోనివని వ్యాఖ్యానముఁ జేయ లేదఁట. ఏపర్వ మెన్నియధ్యాయములు కలిగియుండెనో, యాభారత

రచనాచరిత్ర వ్రాసినవట్టికిఁ జాడిన విశేషము కాఁగలదు. ఇటులు నే జేగాక కాళిదాసుని కాలమునకే భారతము ఛింవరపింపరగా నుండెననియు దాని నాశము దిద్దఁ బ్రయత్నించె ననియు జేసినను విభ్రమము కలిగె ననియు నాకు శంక కలదు. అగోఆటేఁ దీక్షిటర్, జర్మనీ, పూనా, వంగదేశీయులు ప్రయత్నించు చున్నారు. "భాండార్కరు" లోకముపకారమొనర్చిరి. కాని భవిష్యద్వ్యవస్థా కార్యక్రమముకం దా కార్యముగుఱించిన సూచన కాన్పించకున్నది. జర్మనీదేశీయులు కాకుండినను, భారతము లందలిన నొకటిగ మహాభారతజ్ఞానువృత్తి పనిఁ జేసిన బాగుండును.

నేఁటి మహాభారతములో నేది వ్యాసకృతము? యేది వైశంపాయనకృతము? యెద్ది సౌతికృతము చెప్పలేము కాని, యీ క్రిందిశ్లోకార్థము భారతాదిని గుఱించి సూచించుచున్నది.

(౧) కొందఱు "మను" అనుచోటునుండి భారత ప్రారంభ మనిరి. మఱి కొందఱు "ఆస్తీకాది" భారతారంభ మనిరి. అట్లె మఱికొందఱు "ఉపరిచరవసువు" మొదలనిరి.

పైని చెప్పఁబడిన యర్థముగల శ్లోకము కొన్ని వ్రాఁతప్రతులలోఁ గాన్పించకున్నది. ఇది సంస్కృతకవిత్రయకృతములోనైన యుండదు.

కారణ మేమనఁగా, భారతకథకులలోఁ గడపటివాఁ డగు "సౌతి" భారతారంభ మెచటినుండి యైనదో తెలియకపోదు. అట్టివాని చేసిన శ్లోకమే యిది యైనచో "కేచిద్భ్రష్టము" నుపయోగించఁడు. అయినను, జయ, భారత, మహాభారతములను గ్రంథములు మూఁడు కల వనియు, మూఁడు గ్రంథములకు మూఁడారంభములు కలవనియుఁ దెలిసికొనుట కీశ్లోక ముపయోగపడుచున్నది. దీని ననుసరించి యారంభము గనుఁగొందము. "మను" అనుశబ్దముతోఁ గాని, మన్వాది ప్రారంభముతోఁ గాని యాదిపర్వమునం దేయధ్యాయమును బ్రారంభింపఁబడలేదు. టి. ఆర్. కృష్ణమాచార్యులుగారి ప్రతిలో వారీశ్లోకమునకు వ్యాఖ్యానముఁ జేయుచు "మను" శబ్దమునకు మంత్రమర్థ మనియు "నారాయణ" శబ్దము, అష్టాక్షరీమంత్రద్యోతకముగాన "నారాయణం నమస్కృత్య" యను ప్రారంభశ్లోకమునుండియే భారతసంజ్ఞ కలదనియు వ్రాసియున్నారు. ఇది యుక్తియుక్తముగ నున్నది. ఆదిపర్వము 75-వ అధ్యాయారంభమునందు "ప్రజా

(౧) మన్వాదిభారతం కేచి దాస్తీకాది తథాపరే
తథోపరిచరాద్యన్యే విప్రాస్సమ్యగధీయతే. (ఆదిపర్వ 1–66.)

వచేత్ స్మ కథయన్ మునే। త్రైవర్ణికస్యధ" అనికలదు. కాని నక్షత్రప్రజాపతి వంశా రంభము "మన్వాది" వృత్తాంతము నన విలువేదు, కావున, "నారాయణ" శబ్దములోఁ బ్రారంభింపఁబడిన దానికే "మన్వాది" భారత మనుట యుక్తము. ఇది సౌతి భారతమున కగును. ఆస్తి కాదిగాఁ గలయధ్యాయము లేదు. కాని "ఆస్తీక" పర్వమునువది యాదిపర్వాంతర్గతమై, పదుమూఁడవ యధ్యాయమునఁ బ్రారంభింపఁబడుచున్నది. ఇది "వైశంపాయన" భారతమున కారంభ మగును. కారణ మేమనఁగా వైశంపాయనుఁడు జనమేజయునకు భారతముఁ జెప్పుటకుఁ గలకథా బీజమీ "యాస్తీక"పర్వమునందే కలిగియున్నది. ఇది యిరువదినాలుఁగువేల శ్లోకముల మితికలది యుండును అని యిదివఱకే వ్రాసియున్నాను, కొన్ని ప్రతులలో ననుక్రమణికాధ్యాయమునం దీక్రింది యర్థముగల శ్లోకము కలదు. సౌతికృత భారతము లక్షశ్లోకముల మితికలదనియు మనుష్యలోకమున వైశంపాయనుఁడే భారతముఁ జెప్పియుండెననియు నాశ్లోకము నొడివుచున్నది. (౧) వైశంపాయనభారతములో "ఇతిహాస"ము లుండవు. "ఉపరిచర"నుండి ప్రారంభింపఁబడినది. వ్యాసభారతమను దానికే "జయ"మని పేరు. ఇది యాదిపర్వమునం "దఱువదిమూఁడవ" యధ్యాయమునుండి యారంభమగుచున్నది.

వ్యాసుఁడు గ్రంథరచనకు ముందు తనవృత్తాంతముఁ జెప్పుకొనుట యుక్తమై యున్నదిగాన వ్యాసుఁడు తనమాతామహుఁ డగు "ఉపరిచర" వసువు గాథనే యారంభించి చెప్పియున్నాఁడు. వ్యాసగ్రంథము కేవలకౌరవపాండవ చరిత్ర మాత్రమే యై యెనిమిదివేల యెనిమిదివందల శ్లోకములు కలదిగా నుండెను. వ్యాసభారతము "కార్ష్ణ" వేదము స్వరయుక్తము సంహితారూపము. గద్య పద్యాత్మకమై కృష్ణయజుర్వేదమువలె నుండక శ్లోకసంఖ్యాయుత మగుటచే వేదమునందుండు "అనుష్టుప్" ఛందోరూపముగా నుండెను. వేదమున నుండు పటుల ననుక్రమణికాయుక్తముగా నుండెను. అనుక్రమణికం దెలిసికొంటి మేని వ్యాసకృతభారతాంశములు లభింపఁగలవు. అనుక్రమణికాధ్యాయమునం దుండు "తత ఉర్ధ్వశతం భూయః." అను శ్లోకములోని "అధ్యర్ధశతం" అను పదమునకు నూటయేఁబది శ్లోకము లని పెక్కండ్రర్థము చేయుచున్నారు. కాని యనుక్రమణికాధ్యాయము రెండువందల యేనుబదిశ్లోకములు కలిగియున్నది. వివిధశ్లోకనిబద్ధమై యున్నది. అనుక్రమణిక లటులనుండవు. అనుక్రమణికా

(౧) ఇత్యేతస్తు మానుషేలోకే వైశంపాయన ఉక్తవాన్
ఏకం శతసహస్రంతు మయోక్తం వైనిబోధత — అనుక్రమణికాధ్యాయము.

ధ్యాయమునం దాదిని "శతసాహస్ర"ములకును సౌతి జరిగినయుత్తర ప్రత్యుత్తరములతోఁ గూడఁబడినాలుగు శ్లోకములను శేషించిన నూటముప్పది శ్లోకములలోను నూటయొకటి శ్లోకములు ధృతరాష్ట్రపరిదేవనము, సంజయు నోదార్చుటను గాథగాను పోఁగా చెప్పఁబడియెనిమిది శ్లోకములే మిగిలియున్నవి. కడను ముప్పదినాలుగు శ్లోకములలో సౌతి భారతకథన శ్రవణములచే నగుఫలముఁ జెప్పియుండుటచే నలుపదినాలుగు శ్లోకములే యనుక్రమణిక కావలసియుండును. కాని, వ్యాఖ్యాత, అనుక్రమణికాధ్యాయములోని 70 మొదలు 80 వఱకుఁ గలశ్లోకములు కొన్ని ప్రతులలో లేవనుచున్నాఁడు. నాకును గొన్ని ప్రాఁతప్రతులలో నాశ్లోకములు కాన్పించ లేదు. పైకారణము లన్నిటి పరిశోధించినచో వ్యాసకృతానుక్రమణికాధ్యాయము "ఆదిపర్వములోని ప్రథమాధ్యాయము కా దనియు నది సౌతిమహాభారతమునకు ననుక్రమణికాధ్యాయ మనియు విశదమగును. మఱియు "అధ్యర్థశత" శబ్దమునకు నూటయేఁబది యనునర్థము కంటె నిదివఱకుఁ జెప్పినగ్రంథమునకు నధికముగా నర్థశతము (50) అనునర్థము పొసఁగియున్నది. కాన నేఁబదిశ్లోకములచేతనే "యనుక్రమణికను" వ్యాసుఁడు రచించె ననుట యుక్తమగును. అట్టియధ్యాయ మెచటనైనఁ గలదా? కలదు. ఆదిపర్వములోని యఱువదియొకటవ యధ్యాయ మట్టిదియే. ఆ యధ్యాయమునకుఁ గథాసంక్షేపాధ్యాయ మనిపేరు. దానియందేఁబదియాఱుశ్లోకము లున్నవి. మొదటి నైదుశ్లోకములు వైశంపాయనుఁడు జనమేజయునకుఁ జెప్పినవాక్యములు. కడపటిశ్లోకము కూడ వైశంపాయనునిదేను. నడుమ నుండిన యేఁబదిశ్లోకములలో భారతేతిహాసము నిరూపింపఁబడినది. కడపటి శ్లోకమునం దీయనుక్రమణికాధ్యాయములోని గాథకు "జయ" మనుపేరు గలదని చెప్పఁబడినది. (౧) ఆయధ్యాయమే "యనుక్రమణికాధ్యాయ" మనికూడ నఱువదిరెండవ యధ్యాయము పదిరెండవ శ్లోకమునందు చెప్పఁబడియున్నది. (౨) ఆ యఱువదియొకటవ యధ్యాయమునఁ గలకథను మూలభారతముగ వ్రాసెదను.

పాండవు లరణ్యమునం దండ్రి మృతినొందిన పిమ్మటను హస్తిపురికి వచ్చి స్వల్పకాలములోన వేదములందును ధనుర్వేదమునందును విద్వాంసులైరి, వీరి

(౧) [illegible] ।
[illegible] ॥ ఆది 61-56.

(౨) [illegible] మనుక్రమః
[illegible] ॥ ఆ 62-12

సంవత్సరములను "పౌర" సమ్మతులు నగుపాండవులఁ జూచి కౌరవులు సహింప రైరి. పిమ్మటను దుర్యోధనుఁడు కర్ణశకునిసహితుఁడై పాండవుల కనేకాపకారములఁ జేయఁ బ్రారంభించెను. దుర్యోధనుఁడు "కళింగుని" మతము ననుసరించి రాజ్యమునకుఁ గాను పాండవులఁ బీడించెను. భీమున కన్నమున విషముఁ బెట్టించెను. విషము భీముని బాధింపలేదు. నిద్రపోవుచున్న భీముని పాములచేఁ గఱపించెను. కాని విష మెక్కలేదు. దుర్యోధనాదులు పాండవులకుఁ జేయునపకారము లన్నిటియందును బుద్ధిమంతుఁ డగువిదురుఁడు పాండవులకుఁ దోఁచుచుండు నాయపకారములు వారికి రాకుండఁగఁ బ్రతిక్రియలఁ జేయుచుండెను. స్వర్గముఁ బొందిన వారి కెట్టులు దేవేంద్రుఁడు సుఖము గలుగఁ జేయునో, విదురుఁ డట్టులు నిత్యము బహిరంగముగాను రహస్యముగాను పాండవుల కగునపకారములనుండి రక్షించుచుండెను.

పిమ్మట దుర్యోధనుఁడు ధృతరాష్ట్రు ననుజ్ఞఁ గొని వారణావతమున లక్కయింటిఁ గట్టించెను. ధృతరాష్ట్రుఁడు సుతహితముఁ గోరి, పాండవులను వారణావతమున కంపెను. పాండవులు హస్తిపురమునుండి వారణావతమునకు వచ్చిరి. అప్పుడును విదురుఁడు పాండవులకు నుపదేశములఁ జేయుచునే యుండెను. పాండవులు ధృతరాష్ట్రాజ్ఞ ననుసరించి, వారణావతమున లక్కయింటను, "పురోచను"నిచే రక్షింపఁబడుచు నొకసంవత్సర ముండిరి. ఆకాలముననే విదురోపదేశముచే లక్కయింటి యడుగునుండి వెలుపలకు "సొరంగము" త్రవ్వుకొని లక్కయింటి కగ్గి పెట్టి పురోచను నందు దహించి, భయముచే నరణ్యమునకుఁ బఱుగిడిరి. ధార్తరాష్ట్రులచే భయపడి వనమునఁ బఱుగిడు పాండవులు హిడింబవనముఁ జొచ్చిరి. అట భీముఁడు హిడింబుం జంపి వాని చెలియలు హిడింబను బెండ్లియాడెను. ఆమెయందు ఘటోత్కచుఁడు పుట్టెను. పిమ్మట బ్రాహ్మణవేషధారులై వేదము చదువుకొనుచుఁ దల్లితోఁగూడ "ఏకచక్రపుర" మునఁ గొంతకాల ముండిరి. అచట మనుష్యభక్షకుఁ డగు "బకాసురుని" భీముఁడు చంపి యేకచక్రపురవాసుల నోదార్చెను. అచటనే ద్రౌపదీస్వయంవరవృత్తాంతమును విని పాంచాలనగరమున కేగి ద్రౌపది నొంది, సంవత్సరమునకుఁ బైఁగా ద్రుపదపురమున నుండిరి. అపుడు హస్తిపురి కీవృత్తాంతము తెలియఁజేయఁబడి పాండవులు తిరిగి హస్తిపురికి వచ్చిరి. అపుడు భీష్మధృతరాష్ట్రులు సోదరులతో విరోధము మీకుండరాదని పాండవులకుఁ జెప్పి, మీరు సుఖముగ రాజ్యముఁ జేయుటకు "ఖాండవప్రస్థరాజ్యము" తగిన దని యాలోచిం

చితిమి గాన మీరచటికిఁ బోయి రాజ్యముఁ జేయుఁ డనఁగా వారచటికిఁ దమ సుహృజ్జనులతో నేఁగిరి. ఆపట్టణమునం దనేకవత్సరములు రాజ్యముఁ జేసిరి. శత్త్రురాజుల నోడించుచు మిత్త్రులను సంతోషపెట్టుచు ధర్మముగ పాండవులు రాజ్యముఁ జేసిరి. ఆకాలమున భీముఁడు తూర్పుదిక్కును జయించెను. ఉత్తరపు దిక్కు నర్జునుఁడును, పడమటిదిక్కును నకులుఁడును, దక్షిణమును సహదేవుఁడును జయించిరి. పిమ్మట నొకకారణముచే ధర్మరాజు సంవత్సరముపై నొక మాస మర్జును నరణ్యమున నుండఁబంపెను.

(ఇట నాంధ్రీకృతభారత మొకయేఁ డనిచెప్పఁబడుచుండఁగా సంస్కృతభారతము పన్నెండుమాసము లని యొకచోటను, పండ్రెండేండ్లని రెండుచోటులను నర్జునతీర్థయాత్రాకాలముఁ జెప్పుట చర్చనీయాంశము.) అపు డర్జునుఁడు ద్వారవతికేఁగి శ్రీకృష్ణుని చెలియలు సుభద్రను బెండ్లియాడెను. పిమ్మట నర్జునుఁడు శ్రీకృష్ణునిఁ గూడి ఖాండవవనము నగ్నికర్పించెను. అగ్ని యర్జునునకు గాంఢీవ మనుధనుస్సును, అక్షయతూణీరములను కపిధ్వజయుక్త మగుదివ్యరథమును నిచ్చెను. ఆయగ్నిపాలు గాకుండఁగ "మయుఁ" డనురాక్షసుని రక్షించుటచే నాతఁడు, రత్నమయమగు సభను జేసి పాండవుల కర్పించెను. ఆ సభనుఁ జూచి దురాత్ముఁ డగుదుర్యోధనుఁడు లోభబుద్ధి గలవాఁడై శకునితో ధర్మరాజు జూదమాడునటులఁ జేసి పాచికలచేతనే ధర్మరాజును వంచించి పాండవులు పదిరెండేండ్లు వనమునందును నొకయేఁ డజ్ఞాతముగ నుండునటులఁ జేసెను. పాండవు లటులఁ జేసి, పదునాలవయేఁటఁ దమభాగముఁ గోరి దుర్యోధనునుండి భాగము నొందలేక పోవుటచే యుద్ధమైనది. అందు శత్రువులను దుర్యోధనుని పాండవులు చంపి రాజ్యము నొందిరి. (౧) పిమ్మట వారు హయమేధాది క్రతువులను జేసిరి. తరువాతను ధృతరాష్ట్రుఁడు విదురుఁడు, మృతినొందిరి. పిమ్మట (పాండవులు) యుద్ధమృతుల భార్యలను స్వర్గము నొందించిరి. పిమ్మటఁ గృష్ణుఁడు వైకుంఠమున కేఁగఁగా నతనిభార్యలఁ గొంపోయి పాండవులు మహాప్రస్థానికముఁ జేసి స్వర్గమునొందిరి. ఇదియే రాజ్యనాశనమునకైన హేతువు—"జయ" మనునదియు—వైయాసుని మహాభారతానుక్రమణికలో మహాభారతగాథాంశములు లున్నవి. కాని మహాభారతమునందు [illegible] కైన కృష్ణ

(౧) [illegible] పాండవులు రాజ్యము నొందునంతవఱకే యీయుపాఖ్యానమున్నది. [illegible]

నిర్యాణానంతర ప్రస్తావనగాథయు బయలుదేఱ లేక పదునెనిమిది సంవత్సరములకైన యుద్ధమ్మునుల భార్యలు స్వర్గగతులగుట ధృతరాష్ట్రాదుల నిర్యాణము మొదలగునవి యుద్ధానంతరము మూఁడేండ్లకు రచింపఁబడిన వ్యాసునిగ్రంథమున నెటులు వ్రాయఁబడెను? కాని "సౌతి"యొక్క యనుక్రమణికాధ్యాయము నందు వ్యాసుఁడు "జయ"మును రచించి యెటు లీగ్రంథమును లోకమునకు బ్రకాశింపఁ జేయుదు నని యాలోచించుచుండఁగా బ్రహ్మ ప్రత్యక్షమై గణేశు నిచే నీగ్రంథము వ్రాయించి లోకమునకు బ్రకాశింపఁజేయు మనుటయు వ్యాసుఁడటులఁ జేసి శుకాదులచే జదివించిన పిమ్మటను వైశంపాయనుఁడు భారతము వ్యాఖ్యానింపఁ జేయుటయు ననుస్యూతాంశము గానిపించుచున్నది. వైశంపాయనునిచే నాకవేళ వ్యాసుఁడు జయమును యుద్ధానంతరము మూఁడేండ్లకు రచించినను శిష్యులకుఁ జెప్పినాటికి పాండవులు గతించుటచేఁ బాండవనిర్యాణగాథనుఁ గూడ జయమునకొక్క చివరను జేర్చియుండును. కొందఱు పాశ్చాత్యవిద్వాం సులు "ధృతరాష్ట్రాదులు" వనమునకేఁగునాటికి పరీక్షిత్తు పెద్దవాఁడయినందున ఆ కాలమగుటచే యుద్ధానంతరము మూఁడేండ్లకే ధృతరాష్ట్రాదులు గతించియుండ రనియు, పిమ్మట స్వల్పకాలమునకే యాదవపాండవులు స్వర్గమునకేఁగియుండ రనియు వ్రాసియున్నారు. అప్రకారముచే నైనను వ్యాసుఁడు పాండవనిర్యాణ మును జయములో వ్రాసియుండుట విరుద్ధము కాదు. ఆదిపర్వము మొదటి యధ్యాయమునఁ గూడ "సౌతి" ధృతరాష్ట్రాదులు మృతినొందిన పిమ్మటనే వ్యాసుఁడు భారతమును లోకములోఁ బ్రకటించినటులు చెప్పు నీక్రిందిశ్లోకార్థము గమనింపఁదగియున్నది. (౧)

వ్యాసుఁడు పూర్వకాలమునందు, తల్లియొక్కయు భీష్మునియొక్కయు ననుమతి నొంది విచిత్రవీర్యుని భార్యలయందు త్రేతాగ్నులవలె ధృత రాష్ట్రాదుల ముగ్గురఁ గని పిమ్మటను దపస్సుకొఱకు నాశ్రమమున కేఁగెను. అధృతరాష్ట్రాదులు పుట్టి పెరిఁగి పెద్దవారై మృతినొందిన పిమ్మటను భారతము

(౧) మాతుర్నియోగాద్ధర్మాత్మా గాంగేయస్య చ ధీమతః । క్షేత్రే విచిత్రవీర్యస్య కృష్ణద్వైపాయనః పురా ॥ త్రీనగ్నీనివ కౌరవ్యాన్ జనయామాస వీర్యవాన్ । ఉత్పాద్య ధృతరాష్ట్రం చ పాండుం విదురమేవ చ । జగామ తపసే ధీమాన్ పునరేవాశ్రమం ప్రతి ॥ తేషు జాతేషు వృద్ధేషు గతేషు పరమాం గతిమ్ । అబ్రవీద్భారతం లోకే మానుషేఽస్మిన్ మహానృషిః । ... విస్తరం కురువంశస్య గాంధార్యా ధర్మశీలతామ్ । క్షత్తుః ప్రజ్ఞాం ధృతిం కుంత్యాః సమ్యగ్ద్వైపాయనోఽబ్రవీత్ । వాసుదేవస్య మాహాత్మ్యం పాండవానాం చ సత్యతామ్ । దుర్వృత్తం ధార్తరాష్ట్రాణా ముక్తవాన్ భగవానృషిః ॥ ఆదిపర్వము ౧ అధ్యాయము.

ను చేసి మనుష్యలోకమునఁ బ్రకటించెను.... కురువంశముయొక్క విస్తరమును, గాంధారియొక్క ధర్మశీలతయు, విదురుని ప్రజ్ఞయు, కుంతియొక్క ధైర్యము, బాగుగఁ జెప్పెను. వాసుదేవుని మాహాత్మ్యము, పాండవుల సత్యత్వము, ధార్తరాష్ట్రుల దుర్వృత్తమును వ్యాసుఁడు చెప్పెను." (వాసుదేవమాహాత్మ్యము హరివంశములోనిది) పైశ్లోకార్థములచే ధృతరాష్ట్రాదులు మృతినొందిన పిమ్మటనే వ్యాసుఁడు "జయము" ను బ్రకటించి యుండును గాన యుద్ధానంతరగాథలు కూడ జయములో నిమిడియుండుట యాశ్చర్యము కాదు కాని పాండవులకుఁ [illegible] వ్యాసుఁడు పాండవుల మరణానంతరమునఁ గూడ నుండునా యను విషయమందియు నొకటి చాలమందిని బాధించును. నాఁటికాలపు [illegible], మునులు పెద్దలు [illegible] జీవించినవారును మనుజులు బిడ్డలఁ గని యేఁబదేండ్లునుండి స్వర్గస్థులైన పిమ్మట జీవించుకాలము, అన్నియును కూడఁ జూడనుంటిమి గాన, దీర్ఘాయుర్దాయమునకుఁ బుట్టినిల్లగు భరతఖండమునందు, యోగశక్తిచేతను నింద్రియజయముచేతను వ్యాసుఁ డంతదీర్ఘకాలము జీవించి యుండె ననుటలో నతిశయోక్తి లేదు. స్వర్గారోహణపర్వమునందును వ్యాసవిరచిత భాగముండుటచేతనె దానియందును (౧) "ఇది జయమను నితిహాసము" అను నర్థముగల శ్లోకమున్నది. పైని వ్రాసిన "వ్యాసగ్రంథానుక్రమణిక" యందు కొన్ని విచిత్రములు కాన్పించును చూడుఁడు—బక హిడింబవధలవంటి చిన్న యుద్ధములను గుఱించి వ్రాసియు, కిమ్మీర, కీచక, జటాసురవధలు, అంగారపర్ణుఁ డోడించుట, నివాతకవచ, కాలకేయాదియుద్ధములు, దక్షిణోత్తరగోగ్రహణములు వర్ణింపలేదు. భీమాదులు నాలుగుదిక్కుల జయించిన పిమ్మటనే భూవిభజనవివరము చెప్పఁబడినది. రాజసూయయాగముయొక్క పేరైనను లేదు. భీముఁడు తూర్పుదిక్కును జయించె ననుటలో "జరాసంధ" వధయు పాండవు లజ్ఞాతవాసానంతరము తమరాజ్యము నడిగి రనుటలో, సంజయకృష్ణరాయభారములు నిమిడి యున్నవి. ద్రౌపదీవస్త్రాపహరణాదికము కించిత్తైనను సూచింపలేదు. యుద్ధము దుర్యోధనాదులు మృతినొందిరనియే కాని మహాయుద్ధవివర మంతమాత్రము చెప్పలేదు. యుద్ధమృతుల భార్యలు స్వర్గము నొందిరను స్వల్పాంశముఁ జెప్పె వ్యాసుఁడు ముఖ్యములగు ద్రౌపదీపరిభవమును గాని యుత్తరదక్షిణగోగ్రహణములఁ గాని చెప్పక పోవుటకుఁ గారణమేమై యుండును? వ్యాసకృత జయమున నీగాథలు వ్రాయఁబడి (౨)

(౧) "జయోనామేతిహాసోయం." (౨) తిరుపతి దే. ప్రు. కి. మినట.

ఇది ౩౪-వ పుటలోని * చిహ్నముకడనుండి వలసినది.

| పర్వములు. | అనుక్రమణికలో చెప్పఁబడిన యధ్యాయములు. | ప్రాఁతప్రతి ననుసరించి యధ్యాయసంఖ్య. | చెన్నపురి ప్రతి. | బొంబాయి ప్రతి. | కలకత్తా ప్రతి. |
|---|---|---|---|---|---|
| ఆదిపర్వం .. | 227 | 236 * | 240 | 260 | 236 |
| సభాపర్వం .. | 70 | 80 | 80 | 103 | 80 |
| వనపర్వం .. | 269 | 312 | 314 | 315 | 311 |
| విరాటపర్వం .. | 67 | 70 | 72 | 76 | 72 |
| ఉద్యోగపర్వం .. | 186 | 199 | 197 | 196 | 197 |
| భీష్మపర్వం .. | 117 | 120 | 124 | 122 | 114 |
| ద్రోణపర్వం .. | 170 | 203 | 203 | 208 | 204 |
| కర్ణపర్వం .. | 69 | 96 | 97 | 101 | 96 |
| శల్యపర్వం .. | 69 | 73 | 66 | 66 | 65 |
| సౌప్తికపర్వం .. | 18 | 19 | 18 | 18 | 18 |
| స్త్రీపర్వం .. | 27 | 19 | 27 | 27 | 27 |
| శాంతిపర్వం .. | 339 | 366 | 366 | 375 | 365 |
| అనుశాసనికపర్వం | 146 | 168 | 168 | 274 | 92 |
| అశ్వమేధపర్వం .. | 103 | 62 | 92 | 118 | 168 |
| ఆశ్రమవాసపర్వం | 42 | 39 | 39 | 41 | 39 |
| మౌసలపర్వం .. | 8 | 8 | 8 | 9 | 8 |
| మహాప్రస్థానికపర్వం .. | 3 | 3 | 3 | 3 | 3 |
| స్వర్గారోహణపర్వ | 5 | 6 | 6 | 6 | 6 |
| మొత్తం .. | 1935 | 2079 | 2120 | 2313 | 2101 |

పైపట్టికలో నన్నిటికన్న బొంబాయిప్రతిలో ననుక్రమణికాధ్యాయములకు చెప్పఁబడినదానికంటె మూఁడువందల డెబ్బదియెనిమిది యధ్యాయముల హెచ్చుగ నున్నవి. ప్రాఁతప్రతియందు నూటనలువదినాలు గధ్యాయముల మాత్రమే హెచ్చుగ నున్నవి.

ప్రాఁతప్రతి [illegible] ముందు కాశిలో వ్రాయించినది. ఇది "దొడ్డంపేట"లో భాగవతి లక్ష్మీపతి సోమయాజులుగారు వ్రాసియిచ్చిరి. చెన్నపురిప్రతి తెనుఁగున ముద్రింపఁబడిన ప్రతి. బొంబాయి ప్రతి T. R. కృష్ణమాచార్యులవారిది. కలకత్తా ప్రతి ప్రతాపచంద్రరాయిగారి

యుండ లేదేమో? ప్రతిపర్వమునందలి యధ్యాయములసంఖ్యమాత్రమె కాక శ్లోకసంఖ్య కూడ "పర్వానుక్రమణికాధ్యాయము" నందు చెప్పినటుల కాన్పించదు. అన్నిపర్వముల శ్లోకసంఖ్యను బరిశీలించిన తెలుగుమహాభారతమునకుం గలకత్తాప్రతి ననుసరించి 99 వేల శ్లోకములు కాన్పించినవి. నూరువేలలో నొకవేయి మాత్రము కొదవ. హరివంశముతో పాశ్చాత్యులు నూటయేడువేల శ్లోకము లనిరి. కుంభకోణపుఁ బ్రతిని గాని ఆంధ్రలిపిలోఁ గూడిన భారతమునుఁ గాని లెక్కించినచో నూరువేలకుమించి యుండును. చిన్నపర్వ మగుసభాపర్వములోని శ్లోకములను లెక్కింపఁగా పర్వానుక్రమణిక ననుసరించి 2511 శ్లోకములకు మారుగ 2709 శ్లోకము లాంధ్రదేశపు ప్రతిలో నాకుఁ గాన్పించినవి. పెక్కుతాపత్రములచే నాలోచింపఁగా "వ్యాస, వైశంపాయన, సౌతి" యనువారలేగాక తదితరులును కొన్నిశ్లోకములనే గాక కథలను అధ్యాయములఁ గూడ దృశ్య మూలమహాభారతమున నిరికించి యున్నారని యనుభవముచే వ్రాయసాహసించుచున్నాను. పెక్కుఁ దేశపుఁ బ్రతుల ననుసరించిన యధ్యాయసంఖ్యాపట్టికను జూడుఁడు. * (చూ. పుట. ౩౫.)

అనుక్రమణికాధ్యాయములోని యనుశాసనికపర్వాధ్యాయములు నూటపదునెనిమిదిమాత్రమై యుండఁగా బొంబాయిప్రతిలో రెండువందలయెబ్బదినాలుగై యున్నవి. నూటయిరువదియొనిమిది హెచ్చియున్నవి. అనేకభిన్నభిన్నగాథలు కూడ నాంధ్రీకృతభారతములోను, ఆంధ్రలిపిగల సంస్కృతభారతములోను లేనివి బొంబాయిప్రతిలోఁ గాన్పించుచున్నవి. గ్రంథవిస్తరభీతిచే వాని నిట వివరింప లేదు. వ్యాసుఁడు మొదట వ్రాసిన జయము వ్రాఁతప్రతిలో నుండినటులు యుద్ధాంతమువఱకే, యై యుండుననుట [illegible] కాన్పించుచున్నది. భాగవతముకూడ వ్యాసకృతమను నైతిహ్యము కలదు. అదినేఁడు కాన్పించు భాగవతము కాకున్న మానె, భక్తిబీజ మగునదియై స్వల్పపరివ్యాప్తిగ్రంథమై యుండు నని తెలియవలసి యున్నది. భారతమునకుఁ గాలాంతరమున నాగ్రంథమును "సూతా" దులచే వ్యాప్తినొందింపఁబడియున్నది. ఆభాగవతములో నారదోపదేశముచే భాగవతముఁ జేయఁదలఁచుకొని వ్యాసుఁడు సౌప్తికపర్వమునందలి యశ్వత్థామాస్త్రప యుద్ధాంతగాథనే ప్రారంభించి యుండుటచేతను వ్యాసకృతజయము మొదట సంతోషముకై రచింపఁబడి లోకమునందు వ్యాప్తినొందించునాఁటికి స్వర్గారోహణపర్వాంతగాథలఁ గూడ మొదటి "జయ" మునకు ననుబంధముగాఁ జేసియున్నాఁ డని స్పష్ట మగుచున్నది. వైశంపాయ

నుండు జనమేజయునకుఁ జెప్పిన గ్రంథము వాల్మీకిరామాయణమువలె యిరువది నాలుగు వేల శ్లోకములు కలదై యితిహాసవిహీనమై కేవలము కురుపాండవచరితము మాత్రమే గలదై యున్నది. అదియే భారతము. ఆభారతము పాండవులు స్వర్గస్థులగునాఁటికి ముప్పదియాఱు (36) సంవత్సరముల యీడుగలవాఁడై పట్టాభిషేకము నొంది యఱువది సంవత్సరములు రాజ్యముఁ జేసి తక్షకవిషముచేఁ జచ్చిన పరీక్షిత్తునకుఁ గుమారుఁడగు జనమేజయుఁడు "శంకుకర్ణ, శతానీకుల"ను కుమారులను, "అశ్వమేధసత్త్ర" మనుయజ్ఞమునుఁ గడిపిన పిమ్మట సర్పయాగముఁ జేయుఁగాఁ గారణాంతరముచే నది విఘ్నమైనపుడు "వైశంపాయముని"చే జనమేజయునకుఁ జెప్పఁబడినది. పరీక్షిత్తు భారతయుద్ధానంతరము తొంబదియాఱు (96) సంవత్సరములకు మృతినొందెను. అప్పటికి జనమేజయుఁడు తండ్రి మృతినిఁ గుఱుతెఱుఁగని బాలుఁడు. అతఁడు మనుమల నెత్తునాఁటికి, అఱువది (60) సంవత్సరములైన నుండును. అప్పుడే వైశంపాయనుఁడు భారతముఁ జెప్పియుండుటచే యుద్ధానంతరము లేక వ్యాసుఁడు భారతమును రచించిన పిమ్మటను నూటయేఁబది (150) సంవత్సరములకు వైశంపాయనభారతము చెప్పఁబడియున్న దని దృఢముగఁ జెప్పవచ్చును. అపుడు "సౌతి" ఆభారతమును విని యున్నాఁడు. ఆ నడటనుండి తీర్థయాత్రలఁ గావించుకొని శౌనకాదుల సత్త్రయాగమునకువచ్చి మహాభారతమునంతయుఁ జెప్పియున్నాఁడట. సౌతి వైశంపాయనుఁ డొకసారి జనమేజయునకు భారతమును వినిపించినంత మాత్రమునను యిరువదినాలుగువేల (24000) గ్రంథమును కంఠపాఠముఁ జేయలేఁడుగాన దాని నింకొక పదియేండ్లలో నేరిచి శౌనకాదులకుఁ జెప్పియుండె ననవచ్చును. అందువలన సౌతియొక్క మహాభారతము వ్యాసుఁడు "జయముఁ" జేసినతరువాతను రమారమి నూటడెబ్బది (170) సంవత్సరములకు రచియింపఁబడియుండును.

ఇదివఱలోఁ జెప్పఁబడినదానిని వ్యాసునిజయము ఆదిపర్వములోని యఱువదిరెండవ యధ్యాయము మొదలయి యుండినను తదనంతరాధ్యాయములన్నియు వ్యాసకృతము లని తలఁపరాదు. జయమును వైశంపాయనుఁడు జనమేజయునకు వినిపించుచుండఁగా జయములోని సూక్ష్మగాథను జనమేజయుఁ డడి

(౧) కాశీప్రాఁతప్రతియు సన్న్యాయూఁ శ్రీకరణముద కనుయుక్తము వాఁటి ప్రాఁతప్రతియు లేనుకొంచిన యనుక్రమణికాధ్యాయములోనిగాథ పొత్తికపధాంతము యుండెను. పొత్తికపధాంత గాథను వ్యాఖ్యాతలుగ గొలటిచెదము. ఆరదు భాగవతాదనధము.

గినప్రశ్నలకు పెంచి వైశంపాయనుఁడు చెప్పవలసి వచ్చుచుండెడిది. వ్యాసుని రచనాపద్ధతిని సూక్ష్మముగాఁ బరిశీలించినచో వంశావతారణ పర్వములోని యిరువదియాఱవ యధ్యాయమునకుఁ బిమ్మట నేయిరువదిముప్పది శ్లోకముల లోనే ధృతరాష్ట్రాద్యుత్పత్తిగాథనుఁ జెప్పి సంభవపర్వములోని నూటయిరు వదియాఱవ యధ్యాయము చెప్పవలసి యున్నది. కాని, జనమేజయుని కాలం తమ ప్రశ్నలచే నిరువదియధ్యాయములకుఁ బైఁబడిన గాథ పెరిగినది. ఆ యిరువదికిఁ బైఁబడిన యధ్యాయగాథలోను సౌతికృతకల్పనలే కాక సౌతికిఁ బిమ్మటనగు గాథలుకూడఁ జేర్పఁబడెనని నూటయిరువది రెండవ యధ్యాయ గాథచే నూహించుచున్నాను. ఆగాథయిది—

ఉద్దాలకుని కుమారుఁడగు శ్వేతకేతువు తనతల్లి నొక బ్రాహ్మణుఁడు పుత్రార్థియై కామింపఁ దానినిజూచి సహింపక వివాహ నిబంధన నేర్పఱిచె ననునది. ఇది పాండురాజు కుంతితోఁ జెప్పినటుల నున్నది. నిజమునకీగాథ సౌతికిఁ బిమ్మటనై యున్నది. కారణ మేమనఁగా శ్వేతకేతువు, ఉద్దాలకుని కుమారుఁడు. ఉద్దాలకుఁడు ఆరుణియను పేరుగలిగి మిథిలారాజ్యము నేలుచున్న జనకుని సభలో యాజ్ఞవల్క్యునితో వేదాంతచర్చఁ జేసి యోడిపోయినఋషి. యాజ్ఞవల్క్యుఁడు జనమేజయునకు భారతము వినిపించిన వైశంపాయనుని శిష్యుఁడు. యాజ్ఞవల్క్యునకు నుద్దాలకునితో వాదము జరుగునాఁటికే జనమేజయుఁడు కూడ స్వర్గస్థుఁడై యుండెనని యుద్దాలకుఁడు యాజ్ఞవల్క్యు నడిగినపుడే లాహ్యాయని భుజ్యుఁడు యాజ్ఞవల్క్యు నడిగిన ప్రశ్నలచేఁ దెలియుచున్నది. (చూడుఁడు. బృహదారణ్యకోపనిషత్తును) అట్టియుద్దాలకుని పుత్రు గాథను అనఁగా పాండురాజు గతించినపిమ్మటను సుమారు రెండువందలయేఁబది యేండ్లకైన గాథను పాండురాజు కుంతితోఁ జెప్పినటుల సంభవపర్వములోని నూట యిరువదిరెండవ యధ్యాయమునసుంచుట యసంభవముగా నున్నది. ఈశ్వేతకేతుని గాథ జనమేజయుని మరణానంతరముకూడ నైయుండును. అందువలన వ్యాస వైశంపాయనుల జయ భారతములలోనిది మాత్రమే కాక సౌతియొక్క మహాభారతములోనిది కూడ కాదని తలఁతును. ఇంతమాత్రమె కాదు శ్వేతకేతువు కుమారునిగాథ కూడ శాంతిపర్వములోనుండుటచే జనమేజయుఁడు గతించినపిమ్మటను నూఱేండ్లకైన గాథలుకూడ మహాభారతమునఁ జేర్పఁబడినవని వ్రాయ సాహసించుచున్నాను. డాక్టరు "బూలరు" గారు ఆపస్తంబధర్మసూత్రముల కింగ్లీషుభాషాంతరీకరణముఁ జేసియున్నారు. వా రాపస్తంబ హారీత శ్వేతకేతులు సమకాలీను లని

యు ఆపస్తంబుఁడు క్రీ॥ పూ॥ నాలవశతాబ్దపు వాఁడనియు వ్రాసియున్నారు కాని శాకటాయనుని చేతను పాణినిచేతను దమవ్యాకరణములలో నుచ్చరింపఁబడిన యాపస్తంబుఁడును ఉపనిషత్తులలోఁ జెప్పఁబడిన శ్వేతకేతు హారీతులును క్రీస్తు పూ॥ నాలవశతాబ్దపువారని చెప్పుటకు వీలు లేదు కాని జనమేజయునకుఁ బిమ్మటి వారు. అట్టివారిలోని శ్వేతకేతువుయొక్క గాథను పాండురాజు కుంతికిఁ జెప్పుటయు శ్వేతకేతువుతండ్రి గాథను భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పుటయు వ్యాస వైశంపాయన పాఠకృత జయ భారత మహాభారతములకంటెఁ గూడఁ గొన్ని గాథ లిప్పటి మూలమహాభారతమున నిమిడియున్న వని స్పష్టముగఁ జెప్పవచ్చును. దృశ్యమానమహాభారతము సంపన్నస్థితి చేకూరఁగఁ గూడఁ గొన్ని నాఁటులు కూర్పఁబడినదని వ్రాసినందులకుఁ దజ్జ్ఞులు నన్ను క్షమింతురు గాక.

ఇందుకు రెండుమూఁడు నిదర్శనములను మాత్రము వ్రాయుచున్నాను.

పాండురాజు శతశృంగపర్వతమున మృతినొందఁగా మాద్రి పాండురాజుతోఁ జితాగ్నిఁ జొచ్చి మృతినొందినదని ఆదిపర్వముయొక్క ౧౨౫ అధ్యాయమున వర్ణింపఁబడినది కాని ౧౨౭ అధ్యాయమున మాద్రీపాండుల శరీరములు హస్తినాపురికిఁ గొనిరాఁబడి విదురాధిపత్యమున నచట దహింపఁబడినటుల వర్ణింపఁబడియున్నది. నన్నయభట్టుగారీ యసంగత్యము కనిపెట్టియుండుటఁ జూచి కాఁబోలు మాద్రిపాండుల యంగములు కొనిరాఁబడి హస్తిపురిలో విదురాధిపత్యమున సంస్కరింపఁబడిన వని వ్రాసియున్నాఁడు. ఇంకొకటి, ఆదిపర్వమునఁ గర్ణుఁడు సద్యోగర్భజనితుఁడుగా వర్ణింపఁబడినాఁడు. అగాధ యువతి నిష్పత్తిగాఁ జెప్పఁబడియున్నది. ఆరణ్యపర్వాంతమున జనమేజయుప్రశ్నకు వైశంపాయనుఁడు కర్ణ వృత్తాంతముఁ జెప్పుచు గర్ణునిఁ గుంతి పదిమాసములు గర్భముగా మోసి కనినది యని చెప్పియున్నాఁడు. అరణ్యపర్వమున రామాయణగాథ కలదు. అందుఁ గుంభకర్ణుని లక్ష్మణస్వామి వధించినటులఁ గలదు. ఇది సంస్కృతము ననుసరించియే యాంధ్రీకరింపఁబడియున్నది. లక్ష్మణస్వామి కుంభకర్ణునిఁ జంపుట రామాయణగాథా ప్రతిపాదకము లగు గ్రంథములలో నెచ్చటను గానము. ఇట్టి యసంగత్యములు మహాభారతమునఁ బెక్కులుగలవు కాని గ్రంథవిస్తరభీతిచే వ్రాయలేదు. ఇంకొకటి, వ్యాసుని యనుక్రమణికాపద్ధతిఁ జూడఁగా నాతనిజయమున పఞ్చపర్వాంతమువఱకుగల గాథలు విపులముగా వ్రాయఁబడి తక్కినగాథలు క్లుప్తముగా వ్రాయఁబడెనని తెలియఁబడుచున్నది. యుద్ధసంబంధపుగాథలు చాలఁగ్లుప్తముగా వ్రాసినటులఁ గలదు. భీష్మపర్వపుగాథ యాపర్వ

మునఁ బదునూఱునవయధ్యాయములఁ బదునూఱు శ్లోకములచేఁ జెప్పఁబడినది. కాని ధృతరాష్ట్ర సంజయులకును జనమేజయ వైశంపాయనులకును నుత్తర ప్రత్యుత్తరములచేఁ దక్కిన గ్రంథమంతయుఁ బెరిగినది. ద్రోణపర్వము గాథ మాత్రము దిక్కుదిక్కుగను నెనిమిది యధ్యాయములలోఁ జెప్పఁబడినది. తక్కినది జనమేజయునకు ప్రశ్నోత్తరములచేతనే వృద్ధిఁబొందినది. అటులనే కర్ణపర్వ గాథ యొకటిన్నర శ్లోకములుగల కర్ణపర్వము పెరిగిన యధ్యాయముచేతను శల్యసౌప్తికపర్వములు గాథ మున్నది యెనిమిది శ్లోకములు మాత్రమెగల శల్యపర్వమొకటి యధ్యాయముచేతను జెప్పఁబడి తక్కిన గ్రంథమంతయు జనమేజయునుల ప్రశ్నోత్తరములచేఁ బెంపఁబడినది. భారతయుద్ధగాథ నంతయును సూక్ష్మదృష్టితోఁ జదివినయెడల ద్రోణపర్వమునకే మహాయుద్ధములు కలవు. వీరాధివీరులు ద్రోణపర్వమునకే వధింపఁబడినటులు వర్ణింపఁబడియున్నది. వ్యాసకృతభారతముగాఁ దలఁపఁబడు భాగములలో భీష్ముఁడు పదిదినములు సేనాధిపత్యముఁ జేసినటులు గలదు కాని యాతఁడు విశేషయుద్ధముఁ జేసినటులు గాన్పింపదు. వ్యూహములను బన్నుకొనుటతో సరిపోయియుండెను. నాఁటి యుద్ధధర్మములుకూడ నేఁటివలె "సకలయుద్ధములు" (ఎదుటఁబడి పోరాడుట, గోవులు వసములు మొదలగువానిలోఁ జొంది యుండి శస్త్రములను వదలుట) కలవని శాంతిపర్వము మనుస్మృతి కౌటిలీయార్థశాస్త్రము కామందకము శుక్రనీతి యను గ్రంథములలోఁ జెప్పఁబడినదానిచే నూహింపఁబడుచున్నది. భీష్ముఁడును నటులు వ్యూహములఁ బన్నుచు పదిదినములు జెప్పుడో యుద్ధపరిభాషలు కాఁజేఁబడియుండియుండెను. భీష్ముఁడు కత్యద్భుతుఁ డగుటచే వాతఁడు పౌరవాటున శత్రువులకగ్గమై చనిపోవునని దుర్యోధనుఁడు తలఁచియే యూతనిఁ గాఁచుచుండవలెనని పెక్కుమారులు చెప్పుటలుఁ బెంపఁబడిన భీష్మపర్వమునఁ గలదు. భీష్ముని మరణముతోఁ గౌరవులు భయకంపితులై పెద్దప్రయత్నముతో ద్రోణునకు సేనాధిపత్యమిచ్చిరి. ద్రోణుఁడు పెక్కు వ్యూహములఁ బన్నినటుల మహాభారతమునఁ గాన్పించుచున్నది కాని ద్రోణుని సైన్యాధిపత్యకాలమున నాతఁడు శకటవ్యూహమును బన్నెఁగాఁ గౌరవులు క్రౌంచవ్యూహమును బన్నినటులు వ్యాసుని జయమని తలఁపఁబడు మహాభారతమునఁ గలదు. తక్కి- శకటవ్యూహము చేసినే యూతని యుద్ధము పూర్తియైనది. మఱియొకటి, మూలభారతము సౌత్యాదులచేఁ బెంపఁబడినటులనే వ్యాసుఁడు రచించిన కృష్ణకథగల హరివంశము నెగిందియున్నది. అది మొదటిపర్వము మొక్క- రెండవ యధ్యాయము వదియుండవలెనా

టికి శిథిలములైనట్లు కండు వర్ణింపఁబడినది. నేఁడు కాన్పించు హరివంశము గాథావిశాఖలతో నిట్టివలెఁ బెంపఁబడినది. నేఁడు కాన్పించు మహాభారతములోని కొన్నిభాగములు బౌద్ధమత విజృంభణానంతరమును అలగ్జాండరు దండయాత్ర జేసినపిమ్మటను రచింపఁబడియున్నవని కొందఱు పాశ్చాత్యవిమర్శకులు వ్రాసి యున్నారు. విశేషపాఠభేదములు కాళిదాసునాఁటికి కలిగియుండును గాని యంతమాత్రమునచే మహాభారతభాగములు గ్రీసుదేశీయుల దండయాత్రానంత రము పాశ్చాత్యవిమర్శకులు వ్రాసిన ప్రాంతీయకారణములచేఁ గూర్పఁబడెనని తలంచవలసినయవసరము లేదు. కారణమేమనఁగా (౧) "ఏడూక"శబ్దము మహా భారతమున నుండుటచేతను అది బౌద్ధమతస్థుల యస్థికలఁ బూడ్చి దానిపైఁ గట్టిన స్తూప మగుటచేతను (డాగోబా యనిపాలిభాషలోనిపేరు) అట్టి యేడూకములు విస్తారముగా భరతఖండమునఁ గలవని మహాభారతమున వివరింపఁబడుటచేతను బౌద్ధమతవిజృంభణానంతరమునకే మహాభారత భాగములు కొన్ని విరచింపఁ బడెనని కొందఱితలంపై యున్నది. బౌద్ధమతధర్మములు భారతీయ సాంప్రదాయ యుక్తములగుటచేతను బౌద్ధమతమునకుఁ బూర్వముననే యేదేని యొకవిధముగు "ఏడూక" చిహ్నములుండియుండును. ఆకాలమున గృహనిర్మాణము గుం జములపై బొంగు వెదుళ్లను వేసి యుంచ్చుటకుఁ గట్టుచుండిరి. (౨) మయునిచే ధర్మరాజు నకుఁ గట్టఁబడిన సభానిర్మాణము గోడలఁ బెట్టి గృహములఁగట్టుట యారియులలో మునెలు. మహాభారతములో మయసభావర్ణనముఁ జూచినచో గోడలు వర్ణింపఁ బడినయంశములు కాన్పించును. ద్యూతమునకుఁ గృత్రిమాలోచనముఁ జేసిన పిమ్మటను ధృతరాష్ట్రుఁడొకసభాశాలను నిర్మింపఁ జేసియున్నాఁడు, అందు స్తం భములేకాని గోడలు లేవు. ఆకాలమున నిర్మింపఁబడిన గృహాంతర్యములైనను స్తం భములను పునాదినుండి కట్టఁబడినగోడలైయున్నవి. అందువలననే మయుఁడు

(౧) ఏడూకా న్పూజయిష్యంతి వర్జయిష్యంతి దేవతాః ।
ఏడూకచిహ్నా పృథివీ న దేవగృహభూషితా
భవిష్యతి యుగేక్షీణే తద్యుగాంతస్య లక్షణం ॥ వనపర్వం 190 అ ॥

(౨) ఇహైవ తిష్ఠ నిమితా తిల్వలా స్యాదిరావతీ మధ్యే శాలస్య తిష్ఠ క్షారా ప్రాపద్య ఘాయవః ॥ ఋతేన స్థూణా మధిరోహ వంశో గ్రోవిరాజ న్నపసేధ శత్రూన్-పరాస్క మంత్రపన్నం అ. 2-5.

తాత్పర్యం: ఓ గుంజా! నక్రాంగిచేసిన జగిడీకలఠాలకై యూర్ధ్వాగభేదమునకుఁ బాతఁబడినదానవై యుండుము. గృహమధ్యమునకుండిన నిన్ను తోఁటముతో బొంగువేయగా! ఓ వనుధా! సుంద రమైయుండి ప్రకాశించుము శత్రువుల వెళ్లఁగొట్టుము.

"యవనాగ్ర మంతర్న్యగ్ర ప్రతీకసం" అనినాఁడు. అనఁగా లోపలను కొయ్యఁ బెట్టి కట్టిన గోడకు యవనాగ్ర మని పేరు. కీకసశబ్దమునకుఁ గొయ్య యెముక కూడ నర్థమగును. మహాభారత రచనాకాలమునకు ధర్మజనిర్మాణమునాఁటికే దేశ మంతయుఁ గొయ్యలను నడుమనుంచిన గోడలచే రాజమందిరములు ధనికమం దిరములు కట్టఁబడుచుండుటఁ జూచి యాకవి దేవగృహములఁ బూజింపక యే మాగములనే గౌరవించుచున్నా రని వ్రాసియున్నాఁడు. ఇప్పటికాలమున పాశ్చాత్యవాస్తుశాస్త్రవిధానముచేఁ గట్టఁబడినవుండు బాలేడిగృహములు (బం గాళాలు) ఏటుల భారతీయ వాస్తుశాస్త్రవిరుద్ధములో నాఁడటుల "నంతర్న్యగ్ర ప్ర తీకసములు" గల గృహములా వాస్తుశాస్త్ర గర్హితములు. అందువలననే యాకవి వానిని గర్హించియున్నాఁడు. నేఁడుకొందఱు పూర్వాచారపరులు బంగా ళాలను వింట్లను నిందించుచుండుటఁ జూచుచున్నాము. అటులనే నాఁటివారు రే మాకములను నిందించుచుండిరి. అంతర్న్యగ్ర ప్రతీకసభిత్తులపైఁ గట్టినగృహములు దక్షిణమండలాంధ్రులకును నైజామురాజ్య వాసులకును క్రొత్తకావు. బౌద్ధమత విజృంభణకాలమునం దెముకలపైఁ గట్టిన గోడలకు గౌరవము హెచ్చియుండెనే కాని యేమాకము మయునిచేనారంభింపఁబడినదే మొదలునిరూపణము నిశ్చయ ముగాఁ జెప్పవచ్చును.

యవనశబ్దము పలుచోట్ల మహాభారతమున వాడఁబడుటచేఁ బాశ్చాత్య విమర్శకులు కొందఱు మహాభారతములోని కొన్నిభాగము లలెగ్జాండరు దండ యాత్రను జేసినపిమ్మటనే కూర్పఁబడియుండునని వ్రాసియున్నారు. కారణమే మనఁగా గ్రీకులను యవనులని భారతీయులు పిలుచుటచేతను—గ్రీకులను యవను లని భారతీయులు పిలుచుటయు గ్రీసుదేశమునకు భారతదేశమునకు నన్యో న్య సంబంధము కలుగుటయు నలెగ్జాండరు దండయాత్రతోడనె రాలేదు. అంతకుముందు పెక్కు శతాబ్దములక్రితమె సంబంధము కలిగియున్నది. పాణి న్యాచార్యులు క్రీ. పూ. ౭-౮ శతాబ్దముల ప్రాంతమువాఁడని కొందఱును ౧౫ శతాబ్ద ప్రాంతమువాఁడని మఱికొందఱును పూర్వపాశ్చాత్యపండితులు వ్రాసియు న్నారు. పాణినికంటె శాకటాయనుఁడు ప్రాచీనుఁ డనుటకుఁ బాణిని శాకటా యను ననేకసారులు తన వ్యాకరణమునఁ బేర్కొనుటయే నిదర్శనము. అట్టి శాకటాయనుఁడు పాణినికూడ తమ వ్యాకరణములలోఁ బెక్కుసారులు యవన శబ్దము నుచ్చరించియున్నారు. పాణిని శాకటాయనులచేఁ బేర్కొనఁబడిన యవనులనే మహాభారతగ్రంథకర్తయుఁ దనగ్రంథమునఁ బేర్కొనెను. పాణిని

శాకటాయన మహాభారత గ్రంథములలోఁ జెప్పఁబడిన యవనులు గ్రీసుదేశీయులా? వారిలిపి దుష్టలిపి (౧) వారు ముండనము భారతీయాచారవిరుద్ధముగఁ జేయుచుండి యున్నారు. (౨) శాకటాయనుఁడు లిపిమాత్రమె పేర్కొనినాఁడు. పాణిని లిపిని స్మృతిని ఆచారమునుఁగూడ పేర్కొనినాఁడు. మహాభారతమునఁ బెక్కుచోటుల బౌద్ధులనుఁగాఁ బేర్కొనఁబడిరి. పైకారణములచే శాకటాయనాదుల కాలమునకే భారతదేశీయులకుఁ బాశ్చాత్యదేశ సంబంధము కలిగియున్నదనియుఁ బ్రాచీనులు తమగ్రంథములలో యవనదేశీయులనో గ్రీసుదేశీయులనో పేర్కొనియున్నారనియుఁ దలంపవలసియున్నది. పాణిని శాకటాయనులు పేర్కొనినలిపి దుష్టలిపియగుటచే నాలిపి "ఫొనిషియా" లిపియో "కీల" లిపియో యైయుండును యవనులు "అరబ్బులై" యుందురని తలఁచుచున్నాను. అరబ్బుల ముండనముకూడ భారతీయాచారవిరుద్ధమైనది. భారతదేశము అరబ్బులదేశమునకు సమీపము కూడనై యున్నది. అందువలన నరబ్బులనే యవనులని భారతీయులు వ్రాసియుందురు కదా? గ్రీకులఁగూడ నటుపై యవనులని పాశ్చాత్యులచే వ్రాయుట విరుద్ధముకాదు. పైకారణములచే "నలక్జాండరు" వచ్చినతరువాతను భారతభాగములలోఁ గొన్ని రచింపఁబడినవని చెప్పుటకు వీలు లేదు.

మఱియు మహాభారతమునఁ జెప్పఁబడిన విష్ణువియవతారములలో "బుద్ధావతారము" పేర్కొనఁబడలేదు (౩) అందు కృష్ణావతారమునకుఁ బిమ్మటను కల్క్యవతారమె చెప్పఁబడియున్నది. శాంతిపర్వములోని భాగము లించుమించు పన్నిదము "సౌతి" కృతభాగములోనివె యని తలఁపఁబడుచున్నవి. ఆశాంతిపర్వమున దశావతారములలో బుద్ధావతారము పేరు లేకుండుటచే బుద్ధునకుఁ బూర్వమె మహాభారతము పూర్తిచేయఁబడియున్న దని నానిశ్చయాభిప్రాయము. అయినను బుద్ధప్రతిబుద్ధశబ్దములు అచటనచట మహాభారతమునఁ గలవు.

---

(౧) యవనకురా ల్లిపిసృష్టి ॥ ౧-౩-౪౬ ॥ శాకటాయనవ్యాకరణం

"ఇంద్ర వరుణ భవ శర్వ రుద్ర మృడ హిమా రణ్య యవ యవన మాతులా చార్యాణా మానుక్ ॥ ౪-౧-౪ పాణినీయాష్టాధ్యాయి.

(౨) ౨-౧-౭౨ [illegible] "[illegible]" చూడుఁడు.

(౩) హంసః కూర్మశ్చ మత్స్యశ్చ ప్రాదుర్భావా ద్విజోత్తమ

వారాహో నారసింహశ్చ వామనో రామఏవచ ॥

రామో దాశరథిశ్చైవ సాత్వతః కల్కిరేవచ. ౩౪౦ అధ్యా ॥ శాంతిపర్వం.

(౧) కాని యని సాంఖ్యమతోదిత పారిభాషికపదములై "జ్ఞాని" యను నర్థమును మాత్ర మిచ్చుపదములై యున్నవి. బుద్ధునకుఁ బూర్వము మహాభారతము రచింపఁబడియుండును, కాని, షడ్దర్శనములలోని యోగసాంఖ్యదర్శనములు నిరుక్తము అథర్వవేదము మఱికొన్ని నిఘంటువులు మాత్రము నాఁటికి రచింపఁ బడి యుండెనని మాత్రము శాంతిపర్వములోని ౩౧౦-వ యధ్యాయముచేఁ దెలియనగుచున్నది.

మహాభారతములోని "యనుశాసనిక" పర్వము "ప్రక్షిప్త"మని యిటీవలఁ గూర్పఁబడె నని ప్రొఫెసర్ "వింటర్నిట్జు" గారు వ్రాయుచున్నారు. ఎందువలన నట్లుఁ దలఁచిరో తెలియదు. ఆలోచింపఁగా ననుక్రమణికాధ్యాయములో భారతవృక్షవర్ణనయం దానుశాసనికపర్వముపేరు లేకుండుటచేతను వివిధదేశకోశములలో నధ్యాయభేదము విశేషవ్యత్యాసముతోఁ గూడి యుండుటచేతను పర్వాంగకర్తృత్వవిధులలో నానుశాసనికపర్వమునకుఁ బ్రత్యేకవిధి గ్రంథాంతమునఁ జెప్పఁబడక పోవుటచేతను దాని నిటీవలఁ జేర్పఁబడినదానినిగాఁ దలఁచి యుందురు. నిజముగను భీష్మస్వర్గారోహణగాథ తప్ప వేఱు భారతేతిహాసముతో సంబంధించిన గాథ లందుఁ గాన్పింపవు. కాని లక్షశ్లోకపరిమితిగల మహాభారతమున నెనిమిదివేల శ్లోకములు గల భాగమంతయుఁ బ్రక్షిప్తమనుటకు మనసు గొలుపకున్నది. మఱియు వింటర్నిట్జుగారు వీరచరిత్రమై యితిహాస మగు మహాభారతమును బ్రాహ్మణులు స్వార్థపరులై బోధకాంశవాక్యములను బోధకాంశగాథలను మహాభారతమునఁ జొనిపి స్మృతిగాఁ జేసిరనువాదమునకు మగు "నాస్తికులనే హాటిజులుగన్" ప్రాచీనభారతీయ బ్రాహ్మణులపైఁ బ్రయోగించి యున్నారు. వింటర్నిట్జుగారిచే మహాభారతగ్రంథకర్తలుగాఁ దలఁపఁబడిన వ్యాసవైశంపాయనసౌతులు లైనను గానము చేయు ఋషిపాంచవసంస్థానములలోని సూతులైనను బ్రాహ్మణులు కారు. వ్యాసుఁడు నిషాదుఁడు తచ్ఛిష్యుఁ డగు వైశంపాయనుఁడు క్షాత్రపుత్త్రుఁడగు భ్రష్టబ్రాహ్మణుఁడు (యాజ్ఞ

(౧) బుద్ధ మప్రతిబుద్ధత్వా ద్బుధ్యమానంచ తత్త్వతః।
బుధ్య మానంచ బుద్ధంచ ప్రాహుర్యోగనిదర్శనం - ౩౦౬ అధ్యా. శాంతిపర్వం.
ప్రాదుర్భావాశ్చ కథితా భవిష్యా ఇతి యే యథా
తత్ర యే పురుషాశ్చోక్తాః పంచేంద్రియవివర్జితాః
ప్రతిబుద్ధాశ్చ తేసర్వే భక్తాశ్చ పురుషోత్తమం
పశ్యంతి సతతం దేవం నైవాన్యం తమసే రతాః ॥ ౩౪౪ అధ్యా. శాంతిపర్వం.

వల్క్యచరిత్రమున వైశంపాయనుని గాథ కలదు) సౌతి కాని కురుపాండవసంస్థాన ములలోని గాయకులగు సూతులు గాని బ్రాహ్మణులు కారు. భ్రష్టబ్రాహ్మణుఁ డగువైశంపాయనుఁ డైనను భారతము నితిహాససహితముగ రచించెనే కాని బ్రాహ్మణ ధర్మప్రతిపాదకేతిహాసములతోఁ గూర్చియుండలేదు. సౌతికాల మునకే లక్షశ్లోకమితి మహాభారతమునకుఁ గలదు. ఇట్టిస్థితిలో బ్రాహ్మణులు ప్రక్షిప్తగ్రంథముఁ జొనుపుటకుఁ దావెటులు గలుగును? నాతలఁపున సౌతికిఁ బిమ్మటఁ గూడఁ గొన్నిభాగము లందుఁ జేరియున్నవి కాని యవి బ్రాహ్మణధర్మ ప్రతిపాదకములై యుండవు. వింటర్నిట్జుగారికి జమదగ్నిచెప్పులజోడుగాథ మొదలగునవి బ్రాహ్మణకల్పితములుగాఁ గాన్పించినవి. కాని కౌశికుఁడు ధర్మ వ్యాధుఁ డనుకటికవానికడ జ్ఞానోపదేశము నొందుటయు నాళీకజంఘునిగా థలోని దుష్టబ్రాహ్మణుని యయోగ్యత మొదలగు బ్రాహ్మణ్యనీచతను సూచించు గాథలు కూడ మహాభారతమున నున్నవి. అవి వారికిఁ గాన్పింపకపోవుట విచార కరము. ఇంకొకటి-వింటర్నిట్జుగారు యుద్ధపంచకము కౌరవపక్షపాతి (సంజయుఁడు కావచ్చును) చెప్పుటచేత నాభాగము కౌరవపక్షముగా వ్రాయఁబడె ననియుఁ దక్కినభాగము పాండవపక్షముగాఁ జెప్పఁబడె ననియు వ్రాసియున్నారు. అది కూడ పొరపాటని చెప్పవలసియున్నది. కారణ మేమనఁగా యుద్ధపంచక మంత యుఁ గౌరవపక్షముగా వ్రాయఁబడినచోఁ గౌరవసైన్యాధిపతి యగుభీష్ముఁడు తానుపడిపోవు నుపాయముఁ బాండవులకుఁ జెప్పుటయు దుర్యోధనుఁడు ద్రో ణునిసైన్యాధిపతిసమయమున ధర్మజుని బట్టినఁ దిరిగి జూదమాడించి యరణ్య మున కంపెదనను కృత్రిమాలోచనముఁ జేయుటయు ద్రోణుఁడు సైంధవవధ నాఁడు సైంధవుని మోసపుచ్చి యర్జునసాత్యకులను వ్యూహమునఁ జొరనిచ్చుట యుఁ గర్ణభీష్ములు కృత్రిములై మంతనమాడుటయుఁ విదుర-వ్యాసులు సంజయుఁడు ధృతరాష్ట్రుని జీవాట్లు పెట్టుటయుఁ గౌరవపక్షముగానే యాభాగములు వ్రాసి నచో వర్ణింపఁబడకపోవును. ఇతరభాగమంతయుఁ బాండవపక్షముగా వ్రాయఁ బడెననికూడ తలఁప వీలు లేదు. అటులు తలఁచినచో ధర్మజుఁడు కల్లనిజ మనునో పాయముచేఁ గృత్రిమపటిమచే కర్ణునిసారథ్యమున మోసముఁ జేసి వినియోగించు టయు ఆశ్రమవాసపర్వమున ధృతరాష్ట్రుఁడు తనకుమారుల శ్రాద్ధమునకు ధనము నడుగ భీముఁడు శ్రాద్ధమునకు ధనము నీయరాదనుటయు వర్ణింపఁబడకపోవును. కాన వింటర్నిట్జుగారి తలఁపు సరికాదని చెప్పవలసియున్నది.

ఇంకొకటి మాత్రము నిశ్చయము. వ్యాసుఁడు వ్రాసినజయము రణరంగమునకు సైన్యములు వచ్చుటయు మాత్రము విపులముగాఁ జెప్పఁబడి యుద్ధవృత్తాంత మేసంజయునివలననో వినియా వ్యాసుఁడు యుద్ధవృత్తాంతమును ముక్తసరముగాఁ జెప్పియుండును. కాని వైశంపాయనుఁడు జనమేజయునకుఁ జెప్పుటలో ననత్యగాథలు పెక్కు లందు గల్పింపఁబడియుండును. అయసత్యములు దుర్యోధనాదుల దుర్మార్గాతిశయ నిరూపకములు, పాండవుల సత్యాతిశయకములునై యుండును. అయినను జయములోని గాథలుమాత్రము మారకుండఁగ నున్నవని సూక్ష్మదృష్టితో మహాభారతముఁ జదివినఁ దెలియనగును. వైశంపాయనుఁడటు లసత్యకల్పనలఁ జేయుటకుఁ దగిన హేతు వున్నది. కారణ మేమనఁగా:- జనమేజయుఁడు పాండవప్రపౌత్రుఁడు. అందుచేఁ బాండవులయందు గౌరవాతిశయము గలవాఁడు. అతఁడు ప్రశ్నించునపుడే "దుర్మార్గులగు దుర్యోధనాదులు మహాత్ములగు ధర్మరాజాదులను మహాపతివ్రత యగు ద్రౌపదినిఁ గష్టపెట్టిన వృత్తాంతమును సావకాశముగా విరళముగాఁ జెప్పుమా" యనియే ప్రశ్నించుటచే (౧) నామహారాజున కిష్టమగునటులే వైశంపాయనుఁడు పాండవపక్షముగాఁ జెప్పవలసి వచ్చుచుండెడిది. అందువలన నిజముగా దుర్యోధనుపక్షమునఁ గొంతన్యాయ ముండినను, అది వైశంపాయన భారతమున నడఁగి పోయినది. మఱియు నాంధ్రీకృతమహాభారతమున విశేషించి నన్నయభారతభాగమున నింకను దుర్యోధనపక్షపున్యాయము నామమాత్రావశిష్టమై పాండవుల న్యాయమతిశయోక్తులతోను నుత్ప్రేక్షలతోను నింపఁబడినది. కారణ మేమనఁగా నన్నయభట్టును సంబోధించునపుడే రాజరాజనరేంద్రుఁ డేమనెనో చూడుఁడు.

చ. హిమకరుఁ దొట్టి పూరుభర - తేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్తలనఁ - గా మహి నొప్పిన యస్మదీయవం
శమునఁ బ్రసిద్ధులై విపుల - సద్గుణశోభితులైన పాండవో
త్తముల చరిత్ర మాకు - సతతంబు వినంగ నభీష్ట మెంతయున్.

మావంశపుమూలపురుషులలోఁ బ్రసిద్ధిఁగాంచి సద్గుణశోభితు లగుపాండవోత్తముల చరిత్ర నాకు వినఁగోరికయున్న దని ప్రభు వడుగుచుండఁగా నన్నయభట్టుఁ డా పాండవులచరిత్రను మిక్కిలి యోగ్యమైనదానిగా రచింపఁడా? అట్లే రచించినాఁడు. ఒకటిరెం డుదాహరణములఁ జూడుఁడు. అనుక్రమణి

(౧) చూడుఁడు ఆదిపర్వము ౬౨ అధ్యాయము.

శాఖాధ్యాయములలో మూలభారతమునఁ బాండవులను గుంతి వనమునుండి తీసికొనివచ్చినపుడు పౌరులలోఁ గొందఱు శంకించిరని యుండుటచే నాభాగమును గణింపలేదు. లాక్షాగృహదహనానంతరము పాండవులు భీతులై పలాయితులైరని సంస్కృతభారతమున నుండఁగా దాని నాంధ్రీకరణమున సూచింపనే లేదు. సుభద్రాపరిణయగాథ సంస్కృతమునఁ గ్లుప్తముగా నుండఁగ దానిని విపులము చేసియున్నాఁడు.

తిక్కనసోమయాజి స్వతంత్రముగా భారతము నాంధ్రీకరించుటచే గాథలను యథామాతృకగా నాంధ్రీకరించె ననవచ్చును గాని వన్నెయపోయినచోటుల పరిత్యజింప నిష్టములేకయో లోకప్రఖ్యాతినొందిన గాథలను మార్చనిష్టము లేకయో సంస్కృతమునందుండిన దుర్బోధపదములు సంతగా నాంధ్రమున సూచింపలేదు. అవిచారమట వ్రాయ నావశ్యకత లేనందున విరమించితిని.

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి.